# K.T.S.GOVERNMENT DEGREE COLLEGE

**Rayadurg,Anantapur District,Andhra Pradesh-515865**

Accredated by NAAC with $B^+$ Grade

Affliiated to Sri Krishna Devaraya University

Estd.in 1981

https://www.gdcrayadurg.ac.in

Mail:jkc.gdcrayadurg@gmail.com



RAYADURG'S
# K.T.S.CHRONICLE

Rayadurg : APRIL 2024 Volume: 17 Issue: I Shramayeva jayate

## Principal's Foreword

One more month Passed in K.T.S.GDC, Rayadurg Journey, in this month of April K.T.S.College has involved in various activities like NCC, Cyber crime programme, Motivational classes, NCC meetings, RJD visit, Ambedkar Jayanti, Saraswati pooja, Semester exams and Garden cleaning etc..

## EDITORIAL BOARD

Sri.R.Raghurama Murthy : Principal, KTSgdc rayadurg

Sri.Srinivasulu : Vice Principal, KTS gdc rayadurg

Smt. Srinivasulu : IQAC KTS .GDC, Rayadurg

Sri.M. Venkatesulu : Lecturer in English KTS gdc rayadurg

Sri.D.Narayana : Lecturer in Telugu KTS gdc rayadurg

Sri . A.Raghu : Lecturer in Rural Development KTS .GDC, Rayadurg.

CONTENTS

- 1. Participation of NCC Cadets in Gun firing competition
- 2. Basic cyber Hygiene in today's threat landscape
- 3. Awareness programme on motivational classes
- 4.NCC ANO/CTO meeting
- 5.RJD Visit
- 6.Ambedkar Jayanti and Plantation programme
- 7.Sarasawati pooja.
- 8.Commencement of Semester Examinations
- 9.Garden cleaning in the college premises
- 10.Telugu lecturer attended Orientation programme

# 1.Participation of NCC Cadets in Gun firing competition



4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం Lokal App

**గన్ ఫైరింగ్ లో విజేతగా కేటీఎస్ విద్యార్థి హేమంత్**

రాయదుర్గం: గన్ ఫైరింగ్ లో విజేతగా నిలిచిన విద్యార్థి. స్థానిక కే. టి. ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎకనామిక్స్ చదువుతున్న ఎన్. సి. సి క్యాడేట్ కె. హేమంత్ కర్నూల్ లో జరిగిన ఎన్. సి. సి ఇంటర్ కాలేజ్ ఫైరింగ్ కాంపిటీషన్లో ఎన్నికైనాడు. తర్వాత జాతీయ స్థాయిలో హైదరాబాదునందు జరుగబోవు కాంపిటీషన్స్ లో

By N. Phani raju 24 ఏప్రి, 24

Lokal App డౌన్‌లోడ్ చేసుకోండి Google Play



**గన్ ఫైరింగ్ విజేత కెటిఎస్ విద్యార్థి**

**రాయదుర్గం రూరల్ :** స్థానిక కే. టి. ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎకనామిక్స్ చదువుతున్న ఎన్.సి.సి క్యాడేట్ హేమంత్ గన్ ఫైరింగ్ లో విజేతగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ రఘురాం మూర్తి తెలిపారు. అనంతపురంలో జరిగిన ఎన్.సి.సి ఇంటర్ కాలేజ్ ఫైరింగ్ కాంపిటీషన్లో జిల్లాలో ఎన్నికైన క్యాడేట్లలో ఒక్కడిగా, అనంతపురం డివిజన్ డిగ్రీ కళాశాలల నుంచి ఎన్నికైన ఒకే ఒక్క విద్యార్థిగా విజయం సాధించడం అభినందనీయమన్నారు. ఎన్.సి.సి. కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, అధ్యాపకులు హేమంత్ ను అభినందించారు.

గన్ ఫైరింగ్‌లో పాల్గొన్న హేమంత్



**రాష్ట్రస్థాయి గన్ ఫైరింగ్ పోటీలో సత్తా**

**రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:** కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి ఎన్‌సీసీ క్యాడెట్ల గన్ ఫైరింగ్ పోటీల్లో దుర్గం విద్యార్థి విజేతగా నిలిచినట్లు ప్రిన్సిపల్ రఘురామమూర్తి తెలిపారు. పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎకనామిక్స్ చదువుతున్న హేమంత్ ఎన్‌సీసీ ఇంటర్ కళాశాలల విభాగంలో పాల్గొని విజేతగా నిలిచినట్లు చెప్పారు. త్వరలో హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఎన్‌సీసీ సమన్వయకర్త కిరణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ రఘురామమూర్తి

One of the NCC cadets of our college K.HEMANTH Ist B. A Economics, has participated in Gun firing competition by Kurnool battalion and stood as winner of the competition.

# 2.Basic Cyber Hygiene in today's threat landscape










With the permission of our Honourable Principal Dr. R. Raghuramamurthy, The awareness programme conducted on Basic cyber Hygiene in today's threat landscape and All the students and staff members participated and made it successful

# 3.Awareness programme on motivational classes



## మోటివేషన్ క్లాసెస్‌పై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బాలనరసింహులును సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఆర్థిక శాస్త్ర, వాణిజ్యశాస్త్ర విభాగాల సంయుక్తంగా మోటివేషన్ క్లాసెస్‌పై రాయదుర్గం కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు బాలనరసింహులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్నది సాధించని పరిస్థితుల్లో నిరాశ, నిస్పృహలకు లోనుకాకుండా సానుకూల ఆలోచనలతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రయత్నమే విజయానికి మూలమని మోటివేషన్ తరగతిపై విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఆర్థికశాస్త్ర అధ్యాపకులు అన్నపూర్ణ, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు జయప్రకాష్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

Our college economics lecturer Sri. Bala narasimhulu attended GDC Tadipatri and conducted awareness programme on motivational classes and made the students motivated.

# 4.NCC ANO/CTO meeting






NCC officer of KTS GDC RDG attended NCC ANO/CTO meeting at Sri vani Degree college ATP.

# 5.RJD Visit






## కెటిఎస్ డిగ్రీ కళాశాల తనిఖీ

విద్యార్థులతో మాట్లాడుతున్న జెడి నాగలింగారెడ్డి

**రాయదుర్గం రూరల్ :** స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఉన్నత విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ నాగలింగారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ప్రతి తరగతి గదితోపాటు ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం కళాశాలలో నిర్వహిస్తున్న రికార్డులు, ఓటిఎల్‌పి నిర్వహణ, ముఖ గుర్తింపు హాజరు విధానం అమలవుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధ్యాపక బృందంతో ఏర్పాటు చేసిన సమావేశంలో రాబోయే విద్యా సంవత్సరంలో కళాశాల న్యాక్ సందర్శనకు వెళ్లనున్నట్లు తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కళాశాలకు 'ఏ' గ్రేడ్ సాధించడానికి కృషి చేయాలని ప్రిన్సిపాల్ రఘురామమూర్తికి సూచించారు.

Sri D.Nagalinga Reddy RJD Kadapa has visited KTS GDC RDG, inspected and suggested various instructions to the staff of our college.

# 6.Ambedkar Jayanti and Plantation programme



## డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతోత్సవం

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

పట్టణం సమీపంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డా ఆర్.రఘురామమూర్తి ఆదేశానుసారం ఎన్సిసి మరియు జాతీయ సేవా పథక విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డి.నారాయణ హాజరై ప్రసంగించారు. భీంరామ్ రాంజీ అంబేద్కర్ డాక్టర్ బాబాసాహెబ్‌గా ప్రసిద్ధులని, ఆయన ప్రముఖ భారతీయ న్యాయవాధి, ఆర్థిక శాస్త్రవేత, రాజకీయనేత, సంఘ సంస్కర్త, ఆ మహనీయుడు అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడన్నారు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, ముఖ్యంగా మన రాజ్యాంగ శిల్పి అని, అతని దృష్టిలో సమయం అంటే జ్ఞానమునే భావనను కలిగిఉండేవాడని, అతనిని మనసందరము స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు, అధ్యాపకులు గోవర్ధన్, పాండురంగ, ప్రశాంత్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.










Dr B R Ambedkar‘s  Birth Anneversary was  celebrated, staff and students have participated then participated in plantation program.

# 7.Saraswati pooja







## కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సరస్వతి పూజా కార్యక్రమం

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

సరస్వతి పూజ చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.రఘురామూర్తి ఉపదేశమిస్తూ, విద్యార్థిని విద్యార్థులు చక్కగా అలంకరించి, పవిత్ర హృదయాలతో సరస్వతి దేవి పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, ఆ చదువుల తల్లి కరుణాకటాక్షాలు మీ కెల్లప్పుడూ ఉంటాయని, మీరు నైపుణ్యవంతులై జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆ ఆకాంక్షించారు. విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడుతూ ఈ కళాశాల స్నేహపూర్వ వాతావరణం లో మాకెంతో జ్ఞానాన్ని ఇచ్చిందని ఎల్లప్పుడూ ఈ కళాశాలకి ఋణపడి ఉంటామని తెలియజేశారు. కళాశాల మీ నుంచి ఏమి కోరుకుంటుందని అడిగిన ప్రిన్సిపాల్ ప్రశ్నకు విద్యార్థులు బదులిస్తూ మేము మంచి మార్కుల తో డిగ్రీని పుచ్చుకొని మేము చక్కగా స్థిరపడడాన్ని కోరుకుంటుందని అధ్యాపకుల హర్షధ్వానాల మధ్య తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం తృతీయ సంవత్సరపు విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. కళాశాల కామర్స్ విభాగం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడంతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ని మరియు అధ్యాపక బృందాన్ని దుశ్శాలువాలతో సన్మానించారు.

With the permission of principal, Final year students have conducted and performed Saraswati  Pooja and they sought the blessings of goddess of Saraswati devi for their bright and successful Future.

# 8.Commencement of Semester examinations








A part of assessment of students, the even semester examinations of SKU have commenced.

# 9.Garden cleaning in the college premises







With the permission of principal NSS units have taken initiation to clean the garden in the college premises

# 10.Telugu Lecturer attended orientation programme



Our College Telugu lecturer has attended orientation programme at central university Hyderabad.

# THANK YOU